క్లుప్తంగా

నేడు తాగునీటి ప్రయోజనాలపై అవగాహన

క్రోసూరు: క్రోసూరులోని కటకం కల్యాణ మండపంలో సోమవారం సాయంత్రం 6.30గంటలకు తాగునీటి ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహక కమిటీ ఆదివారం తెలిపింది. బాటిల్ వాటర్‌ను వివరిస్తూ.. (హైడ్రోజన్ లోనైజడ్) సురక్షిత తాగునీటి వల్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యావేత్త కె.సత్యనారాణ, డైటీషియన్ డాక్టర్ రంగారావు, ప్రముఖ మర్మకళ నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ సాహు పాల్గొంటారని తెలిపారు.

రవి కుమార్‌కి ఉగాది పురస్కారం



సత్తెనపల్లి: పట్టణానికి చెందిన కళాకారుడు, గాయకుడు బెజగం రవికుమార్ కళా సామ్రాట్ విశిష్ట పురస్కారం, జ్ఞాపిక అందుకున్నారు. పౌరాణిక కళా రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను విశ్వకర్మ జాతీయ ఉగాది పురస్కారం బిరుదు ప్రదానం చేశారు. గుంటూరు విశ్వకర్మ పీఠం ఆధ్వర్యంలో ఆదివారం పురస్కారాన్ని అందజేసింది. రవికుమార్‌ను పలువురు కళాకారులు అభినందించారు.

యువతకు ఉచితంగా కారు డ్రైవింగ్ శిక్షణ

సత్తెనపల్లి: డివిజన్ పరిధిలోని సత్తెనపల్లి, ముప్పాళ్ళ, పెదకూరపాడు, రాజుపాలెం, క్రోసూరు మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల యువకులకు అభయ ఫౌండేషన్ సహకారంతో.. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు దాసరి విజయ్ బెన్ని బాబు, వెలితోటి అనిల్ కుమార్ ఆదివారం తెలిపారు. సత్తెనపల్లిలోని శ్రీ భవాని కారు డ్రైవింగ్ స్కూల్ ద్వారా ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. 20 రోజులు డ్రైవింగ్, 10 రోజుల థియరీ తరగతులు జరుగుతాయన్నారు. కారు డ్రైవింగ్ లో శిక్షణ అనంతరం ఎల్ఎల్ఆర్, లైసెన్స్, సర్టిఫికెట్స్ అందిస్తారన్నారు. ఆసక్తి కలిగిన 19 నుంచి 35 సంవత్సరాల యువకులు అర్హులని, ఇంటర్మీడియట్ లోపు విద్యార్హత ఉండాలన్నారు. పూర్తి వివరాలకు 94404 50422, 88867 77767 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

వాహనదారుల ఇక్కట్లు



సత్తెనపల్లి: పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో ఉన్న రైల్వే గేట్ వద్ద రైళ్ల రాకపోకల సమయంలో వాహనాల రద్దీ విపరీతంగా ఉంటోంది. రైల్వే గేటు వేసిన ప్రతిసారి వాహనదారులు బారులు తీరుతున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చలో ఢిల్లీ.. విజయవంతం చేయండి



నకరికల్లు: బీజేపీ అనుసరిస్తున్న రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ ఏప్రిల్ 5న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ కోరారు. స్థానిక భగత్‌సింగ్ కార్యాలయంలో ప్రజా సంఘాలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ముందుగా మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. పంటకు మద్దతు ధర గ్యారంటీ చట్టం అమలు చేయాలని, రుణాలను పూర్తిగా మాఫీ చేసి రుణ విమోచన కమీషన్ వేయాలని, ఉపాధి హామీ పథకం ద్వారా 200రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాలు, సీఐటీయూ ఆధ్వర్యంలో ఢిల్లీలో మహా ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. కౌలు రైతుసంఘం మండల కార్యదర్శి జి.పిచ్చారావు, పీడీఎం జిల్లా సహాయ కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షేక్.సైదా, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వి.కోటానాయక్, గోదా బాల తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలకు.. ప్రత్యేక బోధన

- ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి పరీక్షలు ఆరంభం
- ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు సిద్ధం
- అన్ని పాఠ్యాంశాల పునశ్చరణపై ఉపాధ్యాయుల దృష్టి
- నూరుశాతం ఉత్తీర్ణతకు.. ప్రభుత్వం చర్యలు



రామకృష్ణాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో ప్రత్యేక తరగతిలో విద్యార్థినులు

సత్తెనపల్లి: ఉన్నత చదువులతో భవితకు పునాది వేసుకోవడానికి పదో తరగతి ఎంతో కీలకం. ఇందులో మంచి మార్కులు సాధించడానికి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ఎంతో కష్టపడుతున్నారు. ఈ విద్యా సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళిక విడుదల చేసింది. సత్తెనపల్లి విద్యా డివిజన్ పరిధిలో 14 మండలాలున్నాయి. వీటిలో 56 పరీక్ష కేంద్రాల్లో 10,300 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు.

కరోనా కారణంగా గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు ప్రతినిత్యం నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో పరీక్ష భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. విద్యార్థుల అభ్యాసన స్థాయి పెంపునకు ప్రత్యేక తరగతులు కొనసాగిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం 8:30 నుంచి 9.15 గంటల వరకు, సాయంత్రం 3.30 నుంచి 5.00 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నాలుగు విభాగాల్లో విద్యార్థులకు ముందు రోజు చెప్పిన పాఠానికి సంబంధించి మరుసటి రోజు ఉదయం పరీక్షలు నిర్వహిస్తున్నారు. 1, 2, 4 మార్కుల ప్రశ్నలు ఇస్తూ వారిలో అభ్యసన స్థాయిని పెంచుతున్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థులను గుర్తిస్తున్నారు. వారికి ఏ పాఠ్యాంశాల్లో సరైన మార్కులు రావడం లేదో.. వాటిపై సందేహాలను నివృత్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నారు.

సత్తెనపల్లి విద్యా డివిజన్ సమాచారం

మండలాలు	: 14
పాఠశాలలు	: 83
పదోతరగతి విద్యార్థులు	: 10,300
బాలురు	: 5,400
బాలికలు	: 4,900
పరీక్ష కేంద్రాలు	: 56

విద్యార్థులు పాటించాల్సినవి..

- పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలి.
- కొత్త అంశాల జోలికి వెళ్లకూడదు.
- టైం టేబుల్ ప్రకారం అన్ని పాఠ్యాంశాలపై దృష్టి పెట్టాలి.
- కష్టమైన పాఠ్యాంశాలకు ఎక్కువ సమయం కేటాయించాలి.
- పునశ్చరణలో ముఖ్యమైన అంశాలను రాసుకోవాలి.
- పరీక్షల సమయంలో క్విజ్, పునశ్చరణ ఎంతగానో ఉపయోగపడుతుంది.
- పాత ప్రశ్న పత్రాలు, మోడల్ ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ చేయాలి.
- ప్రశాంతంగా రోజుకు ఆరు నుంచి ఏడు గంటల పాటు నిద్రపోవాలి.
- పూర్తి పాజిటివ్ మైండ్ సెట్‌తో ఉండాలి.
- సెల్‌ఫోన్‌లకు, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి.

ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి



విజయం సాధించబోతున్నానని భావించి ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలి. ప్రణాళిక బద్ధంగా సమయాన్ని వినియోగించుకోవాలి. కష్టపడి చదవాలని రాత్రులు ఎక్కువగా మేల్కొని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు. సినిమాలు, టీవీలు, ఇతరత్రా పండుగలకు కొన్ని రోజులు దూరంగా ఉంచాలి. రివిజన్ చేసేటప్పుడు ప్రశ్న, జవాబులను బాగా అర్థం చేసుకొని చదవాలి. అర్థమైతే అంత త్వరగా మర్చిపోవడానికి వీలుండదు.

– ఎ.శ్రీనివాసరావు, ఎంఈఓ, సత్తెనపల్లి

నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి



పదో తరగతి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు ఆయా పాఠ్యాంశాల నిపుణులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. వీటి ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని కృషి చేస్తున్నాం. క్లిష్టమైన అంశాలు, సంక్షిప్త ప్రశ్నల సమాధానాలను పునశ్చరణ చేయించడం, వ్యాకరణాంశాలపై అవగాహన కల్పించడం, ఉత్తమ ఫలితాలకు దోహదం చేస్తుంది. అన్నీ ఉన్నత పాఠశాలల్లోనూ ప్రత్యేక కార్యాచరణ అమలు సత్ఫలితాలనిస్తోంది.

– వి.వెంకటేశ్వరరావు,
ఉప విద్యా శాఖ అధికారి,
సత్తెనపల్లి.

భక్తిశ్రద్ధలతో పునీత జోజప్ప మహోత్సవం

ప్రత్యేక దివ్య పూజబలిలో బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య



ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, క్రోసూరు ఏఎంసీ చైర్మన్ సాంబిరెడ్డిని సత్కరిస్తున్న బిషప్ భాగ్యయ్య

పెదకూరపాడు: జలాల్‌పురం గ్రామంలో ఆదివారం పునీత జోజప్ప దేవాలయ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో క్రైస్తవులు జరుపుకున్నారు. గుంటూరు పీఠాధిపతి రెవరెండ్ చిన్నాబత్తిన భాగ్యయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక దివ్య పూజ బలిని నిర్వహించారు. భక్తులనుద్దేశించి ఆయన మాట్లాడారు. తపస్సు సమయంలో దీక్ష పరులు ఉపవాస ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. తోటి వారికి సహాయం చేసి క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని కోరారు. పునీత జోజప్ప మానవాళికి మార్గదర్శమన్నారు. స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, క్రోసూరు ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి మహోత్సవంలో పాల్గొని, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిషప్ భాగ్యయ్య వారిని సత్కరించారు. ఎమ్మెల్యే నంబూరు బిషప్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విచారణ గురువులు చిన్నాబత్తిన హృదయ రాజు, పాదర్ నందిగామ సురేష్, జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి, శివాజీ, మండల సచివాలయాల కన్వీనర్ మాగులూరి అనిల్ కుమార్, యువజన నాయకులు బత్తుల రాజేంద్ర, సర్పంచ్ మాదిరెడ్డి సుజాత, పరిపూర్ణరెడ్డి, సంఘ పెద్దలు పాటిబండ్ల వీరబాబు, ఉడుముల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1992-97బ్యాచ్.. ఫుల్ జోష్



దొడ్లేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు

దొడ్లేరు(క్రోసూరు): పాతికేళ్ల క్రితం పాఠశాలలో చదువుకున్న స్నేహితులు. ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన జీవితాలు. అప్పటి తీపి జ్ఞాపకాలు పంచుకునేందుకు ఆదివారం మళ్లీ బడి బాట పట్టారు. తమకు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి, సత్కరించి గౌరవించారు. బడి బయటకొచ్చాక తాము ఇప్పుడేం చేస్తున్నామో.. వేదికపై చెప్పుకుని సంతోష పడ్డారు. చిన్ననాటి అల్లరి చేష్టలను పంచుకుని ఆనందించారు. మొత్తంగా మండలంలోని దొడ్లేరు జెడ్పీ పాఠశాలలో 1992-97 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. తమ తోటి మిత్రులందరినీ కలుసుకున్న సందర్భంగా పరమపదించిన స్నేహితులను తలుచుకుంటూ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, జేసీ రామకోటిరెడ్డి, ఎ.కేశవరెడ్డి, జి.వాసు దేవరావు, వై.అబ్రహంలింకన్, జి.రామకృష్ణంరాజు, సోమనాథ్, వై.విజయలక్ష్మి, బి.శంకుతుల పాల్గొని ప్రసంగించారు. వారందరినీ పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ గుర్తుగా పాఠశాలకు ఫర్నిచర్ అందజేశారు. సమ్మేళానికి సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నంబూరు

గాదెవారిపాలెం(క్రోసూరు): గాదెవారిపాలెం, హసనాబాద్ గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించారు. గాదెవారిపాలెం సర్పంచ్ దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆహ్వానం మేరకు గ్రామంలో జరిగిన కొలుపులకు హాజరయ్యారు. అనంతరం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాల పురోగతిని తెలుసుకున్నారు. త్వరగా ఇళ్లు నిర్మించుకుని సొంతింటి కల నెరవేర్చుకోవాలని లబ్ధిదారులను ఆయన కోరారు. హసనాబాద్‌లో ఇటీవల అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న గ్రామ పార్టీ నాయకుడు శ్రీరాంశెట్టి చిన్నబ్బాయిని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హసనాబాద్ సర్పంచ్ షేక్ రహీం, షేక్ ముస్తఫా, మండల పార్టీ కన్వీనర్ వెలది అప్పారావు, ఎస్సీ సెల్ కార్యదర్శి గార్లపాటి దాసు, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, కొతారు వెంకట్రావు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మస్తాన్, ఏఎంసీ డైరెక్టర్ ఈదా సాంబిరెడ్డి, సుంకర శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్లు సజావుగా జరిగేలా సహకరించాలి

శావల్యాపురం: ఉగాది పర్వదినం సందర్భంగా ఈనెల 22న మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీఅడవి పేరంటాళ్ళమ్మ తిరునాళ్లకు అమ్మవారి దేవాలయం భక్తులతో కిటకిట లాడింది. ఆదివారం అమ్మ వారి సన్నిధిలో వివిధ గ్రామాలకు భక్తులు పొంగుళ్ళు పొంగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి దేవాలయం చుట్టూ పశువులు, జీవాలు, ప్రదక్షణలు చేయించారు.

వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



శ్రీవారి మంగళ శాసనాలు అందుకున్న శ్రీవారి సేవా సమాజం సభ్యులు

సత్తెనపల్లి: పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆదివారం నిర్వహించారు. ఉగాదిని పురస్కరించుకొని ఆలయ శుద్ధి చేపట్టారు. వేకువఝామున సుప్రభాతం, అర్చన సేవల అనంతరం శ్రీవారి మూల విరాట్‌ను పట్టు వస్త్రంతో అర్చకులు పూర్తిగా కప్పివేశారు. సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్ర జలంతో ప్రదక్షిణగా వెళ్లి.. ఆలయ శుద్ధి చేపట్టారు. ఆలయ శుద్ధి అనంతరం స్వామివారిపై కప్పిన వస్త్రాన్ని తొలగించి, ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పించారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమానికి శ్రీవారి సేవా సమాజం, నారాయణ సేన నగర సంకీర్తన బృందం పాల్గొన్నారు. అర్చకులు వారికీ శ్రీవారి మంగళ శాసనలు అందజేశారు.

బైక్ అదుపుతప్పి.. వ్యక్తికి తీవ్ర గాయాలు



గాయపడిన అన్నవరపు ప్రసాద్

నకరికల్లు: ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చల్లగుండ్ల అడ్డరోడ్డు వద్ద ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. నకరికల్లుకు చెందిన అన్నవరపు ప్రసాద్ ద్విచక్ర వాహనంపై నరసరావుపేట నుంచి నకరికల్లుకు వస్తున్నాడు. అడ్డరోడ్డు ఆంజనేయస్వామి ఆలయం వద్ద స్పీడ్ బ్రేకర్ల వద్ద అదుపుతప్పి పడడంతో.. తలకు గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్పందించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో హుటా హుటీన నరసరావుపేట ఏరియా వైద్యశాలకు అతనిని తరలించారు.

పోలీసులతో టీడీపీ కార్యకర్తలు గొడవ

గాదెవారిపాలెం(క్రోసూరు): గాదెవారిపాలెం గ్రామంలో కొలుపుల సందర్భంగా సర్పంచ్ దేశిరెడ్డి సత్యనారాయణ ఆహ్వానం మేరకు అక్కడకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరయ్యారు. గ్రామంలోని టీడీపీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను ఆహ్వానించారు. ఆయన వస్తున్నాడని తెలిసి ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసేసి గ్రామంలో పెద్ద ఎత్తున్న గొడవ చేసుకుంటూ, కేకలు వేస్తూ టీడీపీ కార్యకర్తలు హల్‌చల్ చేశారు. అంతేకాక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు భోజనం చేస్తున్న ఇంటి వద్దకు వెళ్లి అల్లర్లు చేయటం మొదలు పెట్టారు. దీన్ని గమనించిన ఎస్ఐ మణికృష్ణ , పోలీసు సిబ్బంది అడ్డుకుని అక్కడి నుంచి వారిని పంపించివేశారు. అయితే కొమ్మాలపాటి శ్రీధర్ పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఐతో వాదన పెట్టుకున్నారు. దీంతో టీడీపీ కార్యకర్తలు మరింత రెచ్చిపోయి పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపటి తరువాత వారిలో వారే సర్దిచెప్పుకుని వెళ్లిపోయారు. దీనిపై ఎటువంటి కేసు నమోదు చేయలేదని ఎస్ఐ తెలిపారు.

పేదలకు ఆహారం పంపిణీ



ఆహారం పంపిణీ చేస్తున్న అన్నం కిషోర్

సత్తెనపల్లి: పట్టణానికి చెందిన అన్నం వెంకటరామారావు వైకుంఠ సమారాధన అనంతరం మిగిలిన ఆహార పదార్థాలను ఆయన కుమారుడు అన్నం కిషోర్ పేదలకు ఆదివారం పంపిణీ చేశారు. 16 వ వార్డు శాస్త్రి నగర్‌లోని బేడ బుడిజంగాలు కాలనీలో సుమారు 30 కుటుంబాలకు అందజేశారు. ఆర్యవైశ్య నాయకుడు కాపుగంటి శ్రీవెంకటరత్నం, న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, పెద్దలు కొర్రప్రోలు బదరి నారాయణ, పారా లీగల్ వాలంటీర్లు షేక్ సుబాని, షేక్ ఖాజా ఉన్నారు.

సెల్ టవర్ తొలగించాలని ఆందోళన



సెల్ టవర్ వద్ద ఆందోళన చేస్తున్న నివాసితులు

మాదల(ముప్పాళ్ళ): మాదల గ్రామంలో రుద్రవరం గ్రామానికి వెళ్లే రహదారిలో ఏర్పాటు చేసిన సెల్ టవర్‌ను తొలగించాలంటూ నివాసితులు ఆదివారం ఆందోళన చేపట్టారు. సెల్ టవర్ నుంచి వెలువడే రేడియేషన్‌తో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని నిరసన వ్యక్తం చేశారు. రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని నివాసితులు కోరారు. చిన్నారులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వస్తున్నాయని చెప్పారు. సెల్ టవర్‌కు సంబంధించి గడువు ముగిసిందని, మరలా పునరుద్ధరించేందుకు అనుమతి మంజూరు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, రామారావు, జవ్వాజి కొండలు, జవ్వాజి శేషు, గోపీ, సైదుబాబు, అయ్యప్ప, వెంకటసైదయ్య, సుబ్బారావు, తాళ్ళనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన సత్రానికి విరాళాలు

శావల్యాపురం: మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీఅడవి పేరంటాళ్ళమ్మ అమ్మవారి తిరునాళ్ల వేడుకలు ఈనెల 22న పురస్కరించుకుని కాకతీయ అన్నదాన సత్రానికి దాతలు విరాళాలు అందజేస్తున్నట్లు వ్యవస్థాపక కమిటీ సభ్యులు నాగుబడి వీరనారాయణ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి కాకతీయ అన్నదాన సత్రానికి దాతలు సహకరిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని చినకంచర్ల గ్రామానికి చెందిన దావులూరి శ్రీనివాసరావు- సుబ్బాయమ్మ దంపతులు 5 వేల విస్తరాకులు, 15 వేల వాటర్ గ్లాసులు, 5 వేల కప్పులను విరాళంగా అందజేసినట్లు చెప్పారు.

ఆయనతో పాటు వ్యవస్థాపక కమిటీ సభ్యులు బోడాల లక్ష్మయ్య, ముంద్రు రమణయ్య, బోడెపూడి వెంకటేశ్వర్లు, పానుగోటి వెంకట్రావు, ఉన్నం అప్పారావు, పాల్గొన్నారు.

వీధి కుక్కలు పట్టివేత

శావల్యాపురం: వేల్పూరు గ్రామపంచాయతీ పరిధిలో వీధి కుక్కలు పట్టివేత కార్యక్రమం ఆదివారం నుంచి ప్రారంభించినట్లు పంచాయతీ కార్యదర్శి కొమిటినేని అశోక్‌చౌదరి తెలిపారు. గ్రామంలో వీధి కుక్కల సంచారం ఉండటంతో గ్రామస్తుల సహకారంతో సత్వర చర్యలు చేపట్టామన్నారు. కుక్కలను అడవిలో వదిలి వేస్తామన్నారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని 70 కుక్కలను పట్టుకున్నట్లు చెప్పారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

(సత్తెనపల్లి, పెదకూరపాడు)

99516 02950

Office mail : sakshigntadvt@gmail.com

వాలిన పంటల పరిశీలన



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి, ఏఓ కె.దేవదాసు



ముప్పాళ్ళలో నేలవాలిన మొక్కజొన్న పంట

నకరికల్లు: ఈదురు గాలుల వల్ల సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులను ఆదుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి అన్నారు. కుంకలగుంట గ్రామంలో ఈదురు గాలుల కారణంగా వాలిపోయిన మొక్కజొన్న, అరటి పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. గ్రామంలో 580 హెక్టార్ల విస్తీర్ణంలో మొక్కజొన్న పంట నేలవాలిందని తెలిపారు. పొలంలో నీళ్లు నిల్వలేకుండా చూడాలని, కోత కోసిన కండెలను నాలుగైదు రోజులు ఎండబెట్టాలని సూచించారు. జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయాధికారులకు రైతులు వివరించారు. వాలిపోయిన పంట కోత కోసేందుకు ఎకరానికి రూ.7వేల నుంచి రూ.8వేలు అదనపు ఖర్చు అవుతుందని రైతులు వాపోయారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

నేలవాలిన మొక్కజొన్న

ముప్పాళ్ళ: అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షంతో మండలంలోని పలు గ్రామాల్లోని రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ ఏడాది అధికంగా మొక్కజొన్న పంట సాగు చేశారు. ముప్పాళ్ళ, గోళ్లపాడు, దమ్మాలపాడు, నార్నెపాడు గ్రామాల్లో మొక్కజొన్న నేలవాలింది. పసుపు పంట కల్లాల్లోనే ఉంది. వర్షాలకు తడిస్తే ధర తగ్గే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తోటా రాధాకృష్ణ గారి భార్య నాగేంద్రం గారి ఆస్తిని తనఖా పెట్టుకొని తోటా రాధాకృష్ణ గారికి ఋణము పొందుటకు సంప్రదించినారు కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియజేయ వలయును ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింటు సదరు తోటా రాధాకృష్ణ గారికి ఋణం మంజూరు చేయవలెను. **షెడ్యూలు:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా గురజాల సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఒప్పిచర్ల గ్రామంలో 13వ వార్డులో మాచర్ల నుండి కారంపూడి వెళ్ళే మెయిన్‌రోడ్డులో 12-72 డోర్‌నెం. సరియగు నాకు హక్కు కలిగిన య.35 సెంట్లలో ఈ రోజున నేను నీకు దఖలు పరచి స్వాధీన పరచిన య.0.50 సెంట్లు అనగా 2420 చ.గజములు భూ స్థలమునకు హద్దులు. **తూర్పు:** తోటా అనంతరామయ్య భూమి మరియు నా రాజుకూ ఆయిల్ బంకుకు లీజుకు ఇచ్చిన స్థలం. **దక్షిణం:** ఆయిల్ బంకుకు లీజుకు ఇచ్చిన నా రాజుకూ స్థలం మరియు మాచర్ల నుండి కారంపూడి వెళ్ళు ఆర్ & బి రోడ్డు, **పడమర:** ఆలిబేని సిద్దయ్య భర్త సూరయ్య గారి భూమి. **ఉత్తరం:** తోటా కానకమ్మ గారి భూమి.

ఈ హద్దుల మధ్య చేరివున్న య. 0.50 సెంట్లు అనగా 2420 చ.గజములు అనగా 2032.8 చ.మీటర్లు గల స్థలము ఒప్పిచర్ల గ్రామ డి.నెం. 509/ఎ లోని య.1-20 సెంట్లు డి.నెం.800/ఎ లో య.2.14 సెంట్లు మొత్తం 34 సెంట్లలో నాకు హక్కు కలిగిన య..075 సెంట్లు ఆస్తికి హద్దులు.

లంకా విజయ్‌కుమార్, లంకావంశీకృష్ణ
న్యాయవాదులు 2వ లైను, రవీంద్రనగర్, గుంటూరు.
సెల్: 9030595227, 9848052914

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా వేల్పుల గోపయ్య గారి కుమారుడు ఆంజనేయులు గారి ఆస్తిని తనఖా పెట్టుకొని వేల్పుల వెంకటేశ్వర్లు గారికి ఋణము పొందుటకు సంప్రదించినారు కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియజేయవలయును ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింటు సదరు వేల్పుల వెంకటేశ్వర్లు గారికి ఋణం మంజూరు చేయవలెను. **షెడ్యూలు:** గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి. నరసరావుపేట ఎస్.ఆర్.కు యిలాకా నకరికల్లు మండలములోని రూపెనగుంట్ల గ్రామ పంచాయితీకి చెందినటువంటి ఆస్తి నాకు సంపూర్ణ స్వాధీనాను భోక్తమును కలిగిన రూపెనగుంట్ల గ్రామ డి.నెం.149/20, 147/సి లు తాలుకు విక్రయ ఆస్తికి హద్దులు. **తూర్పు:** కొమ్మినేని రామారావు గారి స్థలం హద్దు, **దక్షిణం:** తన్నీరు బ్రహ్మయ్య గారి స్థలం హద్దు, **పడమర:** రోడ్డు హద్దు, **ఉత్తరం:** రోడ్డు హద్దు

ఈ హద్దుల మధ్య గల చ.గ. 290-4 రెండువందల తొంభై పాయింట్ల నాలుగు చదరపు గజాలకు సరియగు 242.80 చ.మీ. ఖాళీ స్థలముకు ఈ ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్ నెం.6124/2009

లంకా విజయ్‌కుమార్, లంకావంశీకృష్ణ
న్యాయవాదులు 2వ లైను, రవీంద్రనగర్, గుంటూరు.
సెల్: 9030595227, 9848052914

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా కందుల పూర్ణచంద్రరావు గారి కుమారుడు కందుల ఇస్రాయిల్ సత్యప్రకాష్ గారి ఆస్తిని తనఖా పెట్టుకుని ఋణము పొందుటకు సంప్రదించినారు కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియజేయ వలయును ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింటు సదరు కందుల ఇస్రాయేల్ సత్యప్రకాష్ గారికి ఋణం మంజూరు చేయవలెను. **షెడ్యూలు:** గుంటూరు డి॥ నల్లపాడు సబ్.డి॥ యిలాకా అంకిరెడ్డిపాలెం శివారు వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం.935 రు య.5-62 సెంట్లు మిింజుమలె చ.గ. 2826-16లు స్థలముకు పడమర వైపు నాకు హక్కు కలిగి నీకు నేను దఖలు పరచి స్వాధీన పరచిన చ॥గ॥ 133 లు స్థలము అందలి డోరు నెం.5-41-రు, అసెస్‌మెంటు నెం.841రు గల ఏసీసీ రేకుల యింటికి హద్దులు. **తూర్పు:** గొర్లె రాజారావు గారి యింటి హద్దు, **దక్షిణం:** వీధి మార్జిన్ హద్దు, **పడమర:** షేక్ ఈయుంచి గారి ఆస్తి హద్దు, **ఉత్తరం:** అ.12లు వెడల్పు.

ఈ హద్దుల మధ్య చ.గ. 133లు లేక చ.మీ. 111-20 ల్లు స్థలము అందలి ఏ.సి.సి రేకుల ఇల్లు. ఈ ఆస్తికి సంబంధించి డాక్యుమెంట్ నెం.12819/2022 ఎస్.ఆర్.ఓ. నల్లపాడు

లంకా విజయ్‌కుమార్, లంకావంశీకృష్ణ
న్యాయవాదులు 2వ లైను, రవీంద్రనగర్, గుంటూరు.
సెల్: 9030595227, 9848052914

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సిద్దుల బుల్లిస్వామి గారి కుమారుడు రమేష్ కుమార్ గారి ఆస్తిని తనఖా పెట్టుకొని సిద్దుల రమేష్ గారు ఋణము పొందుటకు సంప్రదించినారు కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియజేయ వలయును ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింటు సదరు సిద్దుల రమేష్ గారికి ఋణం మంజూరు చేయవలెను. **షెడ్యూలు:** నరసరావుపేట ఆర్.డి. డిటో ఎస్.డి. యిలాకా గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం ఇక్కుర్రు శివారు అల్లూరివారి పాలెం గ్రామ పంచాయితీ ఏరియాలోని ఇక్కుర్రు శివారు అల్లూరివారి పాలెం గ్రామ కంఠం డి.నెం. 121-3కు మింజుమలె డోర్ నెం.3-9-రు అసెస్‌మెంట్ నెం.409రు గా గల ఏసిసి రేకుల ఇల్లు అవరణ స్థలమునకు హద్దులు. **తూర్పు:** జోలెపోగు పిచ్చియ్య గారి ఇల్లు హద్దు, **దక్షిణం:** ఏసుబర్ల జగన్నాథమ్మ గారి ఇల్లు హద్దు, **పడమర:** రావూరి సైదులు గారి ఇల్లు హద్దు, **ఉత్తరం:** గల్లీ బజారు హద్దు.

ఈ నాలుగు హద్దుల మధ్యన గల చ.గ. 121లకు సరియగు చ.మీ.ల 101-156 ల 10 సం॥ల అందలి చ.గ. 300లలో కట్టుబడి చేసిన పెంకుటిల్లు ఇల్లు కలదు. ఈ ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్ నెం.24852/2021 నరసరావుపేట

లంకా విజయ్‌కుమార్, లంకావంశీకృష్ణ
న్యాయవాదులు 2వ లైను, రవీంద్రనగర్, గుంటూరు.
సెల్: 9030595227, 9848052914